క్లుప్తంగా

పోషకాహారంపై శ్రద్ధ వహించాలి


ర్యాలీలో వ్యవసాయ శాస్త్రవేత్తలు, కళాశాల విద్యార్థినులు

కొణిజర్ల: విద్యార్థులు పోషకాహారంపై శ్రద్ధ వహించాలని వైరా కేవీకే సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ జెస్సీ సునీత సూచించారు. జాతీయ పోషకాహార వారోత్సవాల్లో భాగంగా శనివారం మండలంలోని పల్లిపాడు కార్తీక్ విద్యాలయంలో అశ్వరావుపేట వ్యవసాయ కళాశాల విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. అనంతరం జెస్సీ సునీత మాట్లాడుతూ బాలబాలికలు చిరుతిండ్లకు బదులు పండ్లు, ఆకుకూరలు తీసుకోవాలని చెప్పారు. శాస్త్రవేత్త డాక్టర్ పీఎస్ఎం ఫణిశ్రీ, పాఠశాల కరస్పాండెంట్ నల్లబోలు మాధవరెడ్డి, ఉపాధ్యాయులు

వాహనాల తనిఖీ

సత్తుపల్లిరూరల్: కమిషనర్ ఆఫ్ పోలీస్ ఆదేశాల మేరకు ఇంటిగ్రేటెడ్ చెక్ పోస్టులను సత్తుపల్లి మండలంలోని మేడిశెట్టివారిపాలెం బోర్డర్‌లో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శనివారం సీఐ మోహన్‌బాబు వచ్చిపోయే వాహనాలను తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వాహనాలలో అక్రమంగా మద్యం గానీ, నిషేధిత వస్తువులను గానీ రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఆయన వెంట సిబ్బంది ఉన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

ఏన్కూరు: స్థానిక గురుకుల కళాశాల బైపీసీ ప్రథమ సంవత్సరం విభాగంలో 13 సీట్ల భర్తీ కోసం ప్రతిభ కలిగిన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ టి.శ్రీనివాసరెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. బైపీసీ ఓసి–04, బీసీ–09 సీట్ల భర్తీ కొరకు ఈ నెల 4న గురుకుల బాలుర కళాశాల నందు ఉదయం 10:30 గంటలకు స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహించనున్నట్లు తెలిపారు. పదో తరగతిలో 7 గ్రేడ్ మరియు ఆపైన వచ్చిన అభ్యర్థులకు వారి ప్రతిభ ఆధారంగా సీట్లు కేటాయించనున్నట్లు తెలిపారు. ఉమ్మడి జిల్లా అభ్యర్థులు స్పాట్ కౌన్సిలింగ్‌కు హాజరు కావాల్సిందిగా కోరారు.

పంచలోహ విగ్రహం వితరణ

సత్తుపల్లిటౌన్: పట్టణంలోని శ్రీకృష్ణమందిరానికి పంచలోహ ఆంజనేయస్వామి విగ్రహాన్ని స్థానిక దొంతు దుర్గారావు, సరోజిని దంపతులు శనివారం వితరణగా అందించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు, భక్తులు పాల్గొన్నారు.

నాణ్యతలో రాజీపడొద్దు..

సత్తుపల్లిటౌన్: మున్సిపాలిటీలో చేపడుతున్న అభివృద్ధి పనుల్లో నాణ్యత విషయంతో రాజీపడొద్దని మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్ అన్నారు. పట్టణంలోని 23వ వార్డులో శనివారం నిర్మిస్తున్న డ్రెయినేజీ పనులను పరిశీలించారు. ఈయన వెంట బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

సాయిస్ఫూర్తి విద్యార్థుల ప్రతిభ

సత్తుపల్లిరూరల్: జేఎన్‌టీయూ ప్రకటించిన బీటెక్ మూడో సంవత్సరం ఫలితాల్లో సత్తుపల్లి మండలం గంగారంలోని సాయిస్ఫూర్తి ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు ప్రతిభ చాటారు. ఈమేరకు వివరాలను ప్రిన్సిపాల్ వూటుకూరి శేషారత్నకుమారి శనివారం వెల్లడించారు. కంప్యూటర్ సైన్స్ విభాగంలో నల్లగుండ్ల తేజస్విని 8.68 ఎస్‌జీపీఏ సాధించగా, పసుమర్తి రేష్మ 8.36 సాధించారు. ఇంకా వివిధ విభాగాల్లో కొదుమూరి నీరజ, అనూష్, కోడూరి హరికృష్ణ, కన్నమాల శ్రీయ, నాగం సూర్యనారాయణ, క్షత్రియ భారతి, పోతురాజు నరేంద్ర, భూక్యా రాజేష్, మహిసాక్షి వినోద్ ప్రతిభ చాటారని తెలిపారు. వీరిని కళాశాల చైర్మన్ బండి పార్థసారధిరెడ్డి, విపాసన ఎడ్యుకేషనల్ ట్రస్టీ బండి అన్విద, కరస్పాండెంట్ దాసరి ప్రభాకర్‌రెడ్డి, డైరెక్టర్ చెన్నుపాటి విజయ్‌కుమార్‌తో పాటు ప్రిన్సిపాల్, అధ్యాపకులు అభినందించారు.

‘మిస్ట్’లో ముగిసిన శిక్షణ


బహుమతులు అందజేస్తున్న ప్రిన్సిపాల్ హరికృష్ణ

సత్తుపల్లిరూరల్: సత్తుపల్లిలోని మదర్‌థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాల(మిస్ట్)లో బీటెక్ విద్యార్థులకు పది రోజులుగా కొనసాగుతున్న శిక్షణ శనివారం ముగిసింది. ఈ సందర్భంగా ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ప్రిన్సిపాల్ డాక్టర్ చలసాని హరికృష్ణ బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ డీన్ డాక్టర్ జాకీర్ హుస్సేన్, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ ఎం.వీ.రామచంద్రరావు, సివిల్ విభాగాధిపతి డాక్టర్ ఎల్.సాయిఇంద్రసేనారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మహనీయుడు వైఎస్సార్

దివంగత ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్ రెడ్డి 14వ వర్ధంతిని శనివారం కాంగ్రెస్, వైఎస్సార్ టీపీ నాయకులు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పలుచోట్ల రక్తదానం, అన్నదానాలతో పాటు ఆస్పత్రుల్లో పాలు, పండ్లు పంపిణీ చేశారు. అనంతరం వైఎస్సార్ చేసిన సేవలను వివరించారు.

– సాక్షి నెట్‌వర్క్


సత్తుపల్లిరూరల్: బేతుపల్లిలో.. నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకుడు సుధాకర్, తదితరులు


మధిర: వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు


సత్తుపల్లి: వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న రాగమయి, నాయకులు


పెనుబల్లిలో.. నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్, నాయకులు


ముదిగొండ : న్యూలక్ష్మీపురంలో..


వైరా: వైఎస్సార్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బొర్రా రాజశేఖర్, నాయకులు


చింతకాని : లచ్చగూడెం గ్రామంలో..


ఏన్కూరులో..


వేంసూరులో..


కారేపల్లి: సినిమాహాల్ సెంటర్‌లో..


వైరా: వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న రాములు నాయక్, తదితరులు


వైరారూరల్: గరికపాడులో..


కల్లూరు రూరల్: పేరువంచలో..


ఎర్రుపాలెంలో..


కల్లూరులో..


తల్లాడలో..

బీఆర్ఎస్‌తోనే గ్రామాల అభివృద్ధి

తల్లాడ: బీఆర్ఎస్‌తోనే గ్రామాలు అభివృద్ధి చెందాయని సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య అన్నారు. శనివారం మండలంలోని కుర్నవల్లి గ్రామంలో దళిత కాలనీవాసులకు శ్మశాన వాటిక స్థలాన్ని అప్పగించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సత్తుపల్లి నియోజకవర్గంలో మూడువేలకు పైగా ‘గృహలక్ష్మి’ఇళ్లు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు ఎస్సీకాలనీ వాసులు ఘనంగా పూలతో స్వాగతించి.. సన్మానించి రాఖీలు కట్టారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ రాయల శేషగిరిరావు, ఎంపీపీ శ్రీనివాసరావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వీరమోహన్‌రెడ్డి, వైరా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ భద్రరాజు, సర్పంచ్ లక్ష్మి, సొసైటీ చైర్మన్ ప్రదీప్‌రెడ్డి, కిరణ్‌బాబు, జీవీఆర్ పాల్గొన్నారు.

కమ్యూనిటీ భవనానికి స్థలం పరిశీలన

సత్తుపల్లిటౌన్: పట్టణంలోని శివసాయినగర్‌లో నిర్మించనున్న కమ్యూనిటీ భవనానికి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య స్థలాన్ని పరిశీలించారు.

నియామకం


ప్రమీలకు నియామక పత్రాన్ని అందజేస్తున్న జిల్లా అధ్యక్షురాలు సౌజన్య

బోనకల్: కాంగ్రెస్ పార్టీ బోనకల్ మండల మహిళా అధ్యక్షురాలిగా అమరేష్ ప్రమీల నియమితులయ్యారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య శనివారం ప్రమీలకు నియామక పత్రాన్ని అందించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గాలి దుర్గారావు, పీసీసీ సభ్యుడు కిషోర్, నాయకులు నాగేశ్వరరావు, షాజహాన్, ముస్తఫా, జమాలుద్దీన్, బద్రినాయక్, ముష్టికుంట్ల సొసైటీ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన


ఎర్రుపాలెం: సత్యనారాయణపురంలో పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న తహసీల్దార్ ఉషాశారద


తల్లాడ: నారాయణపురంలో.. పరిశీలిస్తున్న కల్లూరు ఆర్డీఓ అశోక్ చక్రవర్తి

ముదిగొండ/బోనకల్/ఎర్రుపాలెం: మండలంలోని యడవల్లి, మేడేపల్లి, మాదాపురం, కట్టకూరు గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను ఎంపీడీఓ అశోక్‌కుమార్ పరిశీలించారు. అదే విధంగా బోనకల్ మండలంలోని బోనకల్, ముష్టికుంట్ల, రావినూతల, గోవిందాపురం (ఎల్) గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను తహసీల్దార్ పున్నం చందర్ పోలింగ్ బూతులను పరిశీలించారు. ఎర్రుపాలెం మండలంలోని మండలంలోని జమలాపురం, సత్యనారాయణపురం, వెంకటాపురం, నారాయణపురం, రాజుపాలెం, గట్లగౌరారం తదతర గ్రామాల్లోని పోలింగ్ బూత్‌లను తహసీల్దార్ ఉషాశారద పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 18ఏళ్ల నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు నమోదు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమాలలో గిర్దావర్ లక్ష్మణ్, బీఎల్వోలు తదితరులు పాల్గొన్నారు.

సత్తుపల్లిరూరల్/తల్లాడ: సత్తుపల్లి పట్టణంలోని పలు వార్డుల్లో, మండలంలోని పలు కేంద్రాల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను శనివారం సత్తుపల్లి తహసీల్దార్ యోగీశ్వర్ పరిశీలించారు. అదే విధంగా తల్లాడ మండలంలోని నారాయణపురం, మల్లవరం గ్రామాల్లో కల్లూరు ఆర్డీఓ అశోక్‌చక్రవర్తి పోలింగ్ భూత్‌లను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కొత్త ఓటర్ల నమోదు, మార్పులు, చేర్పులు ఏ విధంగా నమోదు చేయాలో బీఎల్ఓలకు వివరించారు. కార్యక్రమంలో తల్లాడ తహసీల్దార్ వి.రవికుమార్, ఎంపీడీఓ కె.శ్రీదేవి, డీఈఈ వి.శ్రీనివాసరావు, ఎఎస్ఓ తిరుపతరావు, ఏఓ ఎండి.తాజుద్దీన్ పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు వినతి

పెనుబల్లి: పెనుబల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సమస్యలు పరిష్కరించాలంటూ ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి తహసీల్‌లో యూడీసీ ముజాహిద్‌కు వినతిపత్రం అందించారు. కళాశాలలో ఖాళీగా ఉన్న బోటనీ, పొలిటికల్ సైన్స్ అధ్యాపకులను భర్తీ చేయాలని, పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లను మంజూరు చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు బెజవాడ సాయిశేషు, దర్గా, ప్రసాద్, మంజుల, సమీర, దామిని, సుమతి తదితరులు ఉన్నారు.

చింతకానిలో..

చింతకాని: ఎన్నికల హామీలను అమలు చేయుటలో బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని టీడీపీ మండల అధ్యక్షుడు నున్నా తాజుద్దీన్ తెలిపారు. టీడీపీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు టీడీపీ మండల నాయకులు తహసీల్ ఎదుట శనివారం ఆందోళన నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ రమేష్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో టీడీపీ మండల ఉపాధ్యక్షుడు తేలుకుంట్ల శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు నన్నక గోపాలరావు, నాయకులు రామారావు, సత్యనారాయణ, వంకాయలపాటి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం..

వైరా: వైరా మున్సిపాలిటీ పరిధిలోని సంతబజార్‌కు చెందిన చిదిరాల నరసింహారావు (62) శనివారం అనారోగ్యంతో మృతి చెందగా మృతుడి కుమారుడు స్నేహితులు రూ.20 వేలు ఆర్థిక సాయం అందించారు. జాలాది రామకృష్ణ, దారగాని చంద్రశేఖర్, ఎన్‌హెచ్‌కే ప్రసాద్ పాల్గొన్నారు.

మాతెపోగు రవికి..

కల్లూరు: రెండు కిడ్నీలు పాడై.. డయాలసిస్ చేయించుకోవడానికి ఇబ్బంది పడుతున్న కల్లూరు పట్టణం శాంతినగర్‌కు చెందిన మాతెపోగు రవికి భవన నిర్మాణ కార్మికులు తమ యూనియన్ ఆధ్వర్యంలో రూ.10,650 లు అందించారు. కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మికుల సంఘం అధ్యక్షుడు నరసింహారావు, మహబూబ్ అలీ, బాలస్వామి, నజీర్, పిచ్చిరెడ్డి, అప్పారావు, బసవయ్య, ప్రసాద్, ఏసురెడ్డి, రాంబాబు, రవి, జాని, లాల్‌మహ్మద్, సత్యం, రాము తదితరులు పాల్గొన్నారు.

ఢిల్లీ స్మృతి వనానికి మట్టి సేకరణ


మట్టిని కలశంలో వేస్తున్న నంబూరి రామలింగేశ్వరరావు, నాయకులు

తల్లాడ: స్వాతంత్ర్య వజ్రోత్సవాల సందర్భంగా నా భూమి నాదేశం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పిలుపులో భాగంగా శనివారం తల్లాడలో ఢిల్లీ స్మృతి వనానికి మట్టి సేకరణ కార్యక్రమాన్ని బీజేపీ ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా రామలింగేశ్వర స్వామి ఆలయంలో అర్చకులు కంచెల సతీష్ శర్మ, తిరునగిరి హరి లచే ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం ఆవరణ నుంచి మట్టి సేకరించి కలశంలో ఉంచారు. ఈ సందర్భంగా నంబూరి మాట్లాడుతూ.. ప్రతి గ్రామంలోని గుడి, బడి నుంచి మట్టిని సేకరించి ఈ నెలాఖరు వరకు ఢిల్లీలో 75 వేల మొక్కలతో నిర్మించనున్న స్మృతి వనానికి తరలించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో గ్రామస్తులు, బీజేపీ అభిమానులు పాల్గొన్నారు.

వైభవంగా విగ్రహ ప్రతిష్ఠ

ముదిగొండ: మండలంలోని వెంకటాపురంలో నూతనంగా నిర్మించిన ఆలయంలో శ్రీబంగారుమైసమ్మ, ముత్యాలమ్మ అమ్మవార్ల విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవ కార్యక్రమం శనివారం వైభవంగా నిర్వహించారు. ఈ విగ్రహప్రతిష్ఠలో గ్రామంలోని భక్తులు పాల్గొని పూజలు నిర్వహించారు. ఆలయ నిర్మాణ కమిటీ ప్రతినిధులు ప్రతిష్ఠామహోత్సవ కార్యక్రమానికి హాజరైన భక్తులకు అన్నదానం చేశారు. ఆలయంలో ఎస్సై నరేష్ పూజలు చేశారు. కార్యక్రమంలో టీపీసీసీ సభ్యుడు నాగేశ్వరరావు, సర్పంచ్ అనంతరాములు, మల్లయ్య, కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

భూషణం మృతికి నివాళి

కొణిజర్ల: మండలంలోని చిన్నగోపతికి చెందిన సీపీఎం సీనియర్ నాయకుడు లింగాల నాగభూషణం(95) అనారోగ్యంతో శనివారం మృతి చెందాడు. ఆయన మృతి చెందిన విషయం తెలుసుకున్న సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు పోతినేని సుదర్శన్ నాగభూషణం మృతదేహాన్ని సందర్శించి మృతదేహంపై ఎర్రజెండా కప్పి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, జిల్లా కమిటీ సభ్యులు సరళ, వీరభద్రం, భారతి, నాయకులు పాల్గొన్నారు.

సీఐటీయూలో పలువురి చేరిక

పెనుబల్లి: మండలానికి చెందిన పలువురు భవన నిర్మాణ కార్మికులు శనివారం సీఐటీయూ యూనియన్‌లో చేరారు. వారికి సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యుడు చలమాల విఠల్‌రావు సభ్యత్వం అందజేసి సీఐటీయూ యూనియన్ లోకి ఆహ్వానించారు. భవన నిర్మాణ కార్మికులకు ప్రభుత్వం ప్రకటించిన మోటారు సైకిళ్లను వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బాబు, హరి, వర ప్రసాద్, నరసింహం, రామకృష్ణ తదితరులు ఉన్నారు.

పాఠశాలలో గ్రీన్ కలర్ డే

మధిర: మధిర పట్టణంలోని శ్రీనిధి కాన్సెప్ట్ పాఠశాలలో శనివారం గ్రీన్ కలర్ డేను నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ బి.అంజన్‌బాబు మాట్లాడుతూ.. విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించడం కోసం గ్రీన్ కలర్ డేను నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ చందు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఫ్రెషర్స్ డే వేడుకలు

కారేపల్లి: కారేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలు శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు నృత్యాలు, తదితర కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సింహాచలం, విశ్రాంత ఉపాధ్యాయుడు మనీశ్వర్, అధ్యాపకులు మల్లిక, జయప్రకాశ్, దుర్గాప్రసాద్, మోహన్, వనిత, పార్థసారధి, రమ, లక్ష్మీనారాయణ, యాకయ్య, రాంబాబు, ఖాసీం, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం

సత్తుపల్లి/ఏన్కూరు: కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే అన్ని వర్గాల ప్రజలకు అభివృద్ధి జరిగిందని కాంగ్రెస్ నాయకుడు కొండూరు సుధాకర్, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ తోట సుజలారాణి, వైరా నియోజకవర్గ అభ్యర్థి బానోత్ విజయభాయి లు అన్నారు. శనివారం సత్తుపల్లి పట్టణంలోని విరాట్‌నగర్, ద్వారకాపురి కాలనీలలో, ఏన్కూరులోని గంగుల నాచారంలో వారు కాంగ్రెస్ పథకాలను గడపగడపకు తిరుగుతూ.. వివరించి.. గ్రామంలోని ఇళ్లు, డ్రెయినేజీలు, సీసీరోడ్లు, పోడు భూములకు పట్టాల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పద్మజ్యోతి, సర్పంచ్ మందపాటి ముత్తారెడ్డి, మలిరెడ్డి పూర్ణచంద్రారెడ్డి, ఉడతనేని అప్పారావు, గాదిరెడ్డి సుబ్బారెడ్డి, దూదిపాల రాంబాబు, రవీందర్‌రెడ్డి, ఎస్‌కె మౌలాలి, కొత్తూరు కోటేశ్వరరావు, తోట గణేష్, కిరణ్‌రెడ్డి, నాగళ్ల ప్రసాద్, నాగళ్ల రామారావు, చిల్లగుళ్ల వెంకటేశ్వరరావు, బాబురావు, వీరాస్వామి, పూచి గోవర్ధన్, ఉదయ్, కంభంపాటి కాంతారావు, ధారావత్ నాగరాజు, మహీంద్రా, భాషా, అయ్యప్ప, సురేష్, ప్రసాద్, ఏన్కూరులో కాంగ్రెస్ నాయకులు వెంకటేశ్వర్లు, ప్రహ్లాదు, నాగేశ్వరరావు, శివకుమార్, నర్సమ్మ, బుచ్చమ్మ, గంగులు పాల్గొన్నారు.

లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలి


మధిర కోర్టులో మాట్లాడుతున్న జడ్జి కార్తీక్‌రెడ్డి

మధిర: ఈ నెల 9వ తేదిన నిర్వహించనున్న జాతీయ మెగా లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలని మధిర జూనియర్ సివిల్ జడ్జి టి.కార్తీక్‌రెడ్డి సూచించారు. శనివారం కోర్టు హాలులో జరిగిన సమావేశంలో పోలీస్ అధికారులు, న్యాయవాదులతో చర్చించారు. కార్యక్రమంలో వైరా ఏసీపీ ఎంఏ రెహమాన్, మధిర, వైరా సీఐలు వసంత కుమార్, సాగర్, వైరా, ఎర్రుపాలెం, బోనకల్, రూరల్, మధిరటౌన్, వైరా, తల్లాడ ఎస్సైలు.. ప్రసాద్, ఎం.సురేష్, సాయికుమార్, రఫీ, రాజేష్, పి.సురేష్, మధిర, వైరా ఎక్సైజ్ ఎస్సైలు శార్వాణి, కిరీటీ, ఏపీఓలు నాగలక్ష్మి, భద్రయ్య న్యాయవాదులు వాసంశెట్టి కోటేశ్వరరావు, కావూరి రమేష్, గంధం శ్రీనివాసరావు, విజయ్ కుమార్, సతీష్, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్ఎస్‌యూఐ నిరసన దీక్ష


వైరా: రిలే దీక్షకు సంఘీభావం తెలుపుతున్న పొంగులేటి శ్రీనివాసరెడ్డి

సత్తుపల్లి/వైరా: మెగా డీఎస్సీ వేయాలని కోరుతూ ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో సత్తుపల్లి పట్టణంలోని అంబేడ్కర్ సెంటర్‌లో, వైరాలోని రింగ్ రోడ్డు సెంటర్‌లో శనివారం నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా సత్తుపల్లిలోని దీక్షకు కాంగ్రెస్ నాయకురాలు డాక్టర్ మట్టా రాగమయి, వైరాలోని దీక్షకు కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ కోచైర్మన్ పొంగులేటి శ్రీనివాసరెడ్డిలు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగుల చెలగాటం ఆడుతుందని విమర్శించారు. అరకొర నోటిఫికేషన్లను విడుదల చేస్తూ నిరుద్యోగులను మభ్య పెడుతుందన్నారు. రాష్ట్రంలో డీఎస్సీ పోస్టులు ఏళ్ల తరబడి ఖాళీగా ఉన్నప్పటికీ వాటిని భర్తీ చేయడంలో ప్రభుత్వం వైఫల్యం చెందిందన్నారు. ఇప్పటికైనా తక్షణమే డీఎస్సీ నోటిఫికేషన్‌ను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ నియోజకవర్గ అధ్యక్షుడు అర్వపల్లి సందీప్‌గౌడ్, దీపక్ సాయి, గోవర్ధన్, కల్యాణ్, ప్రశాంత్‌రెడ్డి, కార్తీక్, ఇబ్రహీం, పవన్, రవితేజ, గణేష్‌గౌడ్, నవీన్, వైరాలో.. మార్క్‌ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్, విజయబాయి, దార్నా రాజశేఖర్, మిట్టపల్లి నాగి, పణితి సైదులు, ఎన్ఎస్‌యూఐ బాధ్యులు పాల్గొన్నారు.

ఎర్రగుంటపాడు లింకు కెనాల్‌ను పునరుద్ధరించండి


వరదనీటి కాలువను పరిశీలిస్తున్న బీజేపీ నాయకులు

వేంసూరు: బేతుపల్లి వరదనీటి కాలువపై ఎర్రగుంటపాడు నుంచి కల్లూరుగూడెం, బీరవల్లి, గూడూరు గ్రామాల్లోని సుమారు 15కు పైగా చెరువుల నీటి పారుదలకై ఏర్పాటు చేసిన లింకు కెనాల్‌ను పునరుద్ధరించాలని బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ భాస్కర్ల వీరంరాజు అన్నారు. శనివారం వేంసూరు మండల బీజేపీ అధ్యక్షుడు పర్సా రాంబాబు నేతృత్వంలోని ప్రతినిధుల బృందంతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా బాస్కర్ల, జిల్లా కార్యదర్శి నాయుడు మాట్లాడుతూ.. కెనాల్‌ను మరమ్మతులు చేపట్టకపోతే.. నాలుగు గ్రామాల్లోని కీనసం మూడువేలకు పైగా ఎకరాలు నీటి ఎద్దడికి గురయ్యే ప్రమాదముందన్నారు. ఈ విషయంపై నీటిపారుదల అధికారులు దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి తుమ్మూరు చంద్రమోహన్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షులు మట్టా ప్రసాద్, మావూరు రఘునాథరెడ్డి, గొర్ల ప్రభాకర్‌రెడ్డి, కిన్నెర మహేష్ తదితరులు పాల్గొన్నారు.